2 లో..



చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు : 14

## జోగులాంబ అమ్మవారికి పట్టు

# వస్త్రాలు సిద్ధం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారికి, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవేరుల సమర్పణ కోసం శ్రీ కులదైవమైన శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి, స్వామివారి దేవేరుల పట్టు వస్త్రాల సమర్పణను సోమవారం రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ



పుండరీక భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లిలో మగ్గంపై పట్టు వస్త్రాలు, సారెలు నెయ్యడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు చిట్టిమల్ల లక్ష్మీనారాయణతో పాటు ధర్మకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ చేసిన దండు నాగేశ్వరరావు

**నాగార్జునసాగర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

సేవా కార్యక్రమాలలో ముందు ఉండే జూనియర్ ఏఎన్ఆర్ దండు నాగేశ్వరరావు ఆదివారం అందులు వికలాంగులకు వృద్ధులకు దుప్పట్లు పండ్లు,ఆహార పదార్థాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపకులు దండు





నాగేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు మాచర్ల మండలంలోని పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేజేరావు అభిమానులు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనేకమంది వృద్ధులకు అందులు,వికలాంగులకు దుప్పట్లు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.

## కాంట్రిబ్యూటరీపెన్షన్ విధానం రద్దు

# చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పెన్షనర్ల పై కేంద్రం నిర్లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి

2




# జాతీయ లోక్ అదాలత్ లో 510 కేసులకు పరిష్కారం

**జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మొహమ్మద్ గౌస్**

తుంగతుర్తి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి జూనియర్ సీన్ సివిల్ కోర్టు లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 510 కేసులు పరిష్కారమయ్యాయని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా తెలిపారు. ఇందులో అన్ని కేసులకు సంబంధించిన ఆరు లక్షల 29 వేల ఎనిమిది వందల తొంబై రూపాయలు ప్రభుత్వానికి జమ చేసినట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్ల మోసాల్లో ఆరు లక్షల 24 వేల 047 రూపాయలు బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

## ప్రోటోకాల్ కార్యాలయాన్ని ఆకస్మిక

# తనిఖీలు . ఈఓ వెంకట్రావు..

9 లో..



శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపై ప్రోటోకాల్ కార్యాలయాన్ని ఆలయ ఈవో ఎస్. వెంకట రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా ప్రోటోకాల్ విభాగం పనితీరు, విధి నిర్వహణ తీరు మరియు అమలులో ఉన్న విధానాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా వీఐపీ కార్యక్రమాల షెడ్యూల్, ఉన్నతాధికారుల దర్శన ఏర్పాట్లు, ఇతర ప్రోటోకాల్ వివరాలు, అలాగే ప్రోటోకాల్‌కు అర్హులైన వ్యక్తుల వివరాలను విచారించి పరిశీలించారు.

# తెలంగాణలో మిన్నంటిన సంబరాలు

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### సేవా కార్యక్రమాలతో చాటుకున్న అభిమానం

### ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసిన అభిమానులు

**నాగార్జునసాగర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, జనహృదయ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు రాజకీయాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డిపై ఉన్న మమకారాన్ని చాటుకుంటూ సాగర్ తీరంలో అభిమానులు సందడి చేశారు,?ఆదివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఏరియా కమల నెహ్రూ హాస్పిటల్ లో ఏపీ మాజీ ముఖ్యమంత్రి అభిమానులు ?పుట్టినరోజును పురస్కరించుకుని పేషంట్లను పరామర్శించారు,ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్లకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. నిరుపేదల ఆకలి తెలిసిన నాయకుడు జగన్ అని,ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో తృప్తినిచ్చిందని అభిమానులు ఈ సందర్భంగా పేర్కొన్నారు,?అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ సెంటర్‌లో జగన్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.



అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకు న్నారు,జై జగన్ నినాదాలతో మెయిన్ బజార్ పరిసరాలు మారుమోగాయి.?ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు,కోట్లాది మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా అభిమానాన్ని సాధించిన ఒక గొప్ప నాయకులు అధికారంలో ఉన్నా లేకున్నా ఆయన నిరంతరం ప్రజల పక్షానే నిలబడతారు పేదల కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి ఆయనపై ఉన్న అభిమానానికి సరిహద్దులు లేవని నిరూపించడానికే తెలంగాణ గడ్డపై ఈ వేడుకలు నిర్వహిస్తున్నాం.ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలి



భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో టీం జగన్ కోసం సభ్యులు వి రమణ,వెంకటేష్,సురేష్,భూపతి రవి, రాయపూడివిజయ్,నాని,శివ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి

### 5వ అదనపు జిల్లా జడ్జి కె వి చంద్రశేఖరరావు

**మిర్యాలగూడ,డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి)**

: చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని సత్వరం ప్రశాంతత పొందాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా



జడ్జి కె.వి.చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేసిన సందర్భంగా కోర్టులో ప్రమాద బాధితులు రూ.15 లక్షలు చెల్లించాలని 2022లో కేసు వేశారని, సంవత్సరాలు పట్టిందని, నేడు భీమా కంపెనీతో రాజీమార్గం లోక్ అదాలత్ లో



5లక్షల రూపాయలు పొంద గలిగారని ఆయన అన్నారు. చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు భార్య భర్తల తగాదాల కేసులు పెండింగ్ పెట్టకుండా సత్వరం పరిష్కరించు కోవాలని ఆయన కోరారు. కేసుల పరిష్కారం లో ల పట్టుదలకు పోకుండా మెట్టు దిగి, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ,అలుగుబెల్లి భూపతిరెడ్డి, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్న, ఎస్ ఐ లు సైదిరెడ్డి, రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణయ్య, లక్ష్మయ్య అడ్వకేట్లు లింగంపల్లి అంజయ్య, విజయ సారథి, సకినాల వేలాద్రి, కోడెద సత్యనారాయణ, వాకిటి శ్రీనివాస్, రాయారపు భాస్కర్ , కంభంపాటి రామకృష్ణ, డి రాజశేఖర్ నాయక్, మాతంగి ె, సిహెచ్ వై డి ప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న చారుగుండ్ల రాజశేఖర్

**గరిడేపల్లి,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి) :**



ప్రిన్సిపాల్స్ %డ% సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం చారుగుండ్ల రాజశేఖర్ అందుకు న్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మానసిక వికాసం కొరకు కృషిచేసి, సమాజసేవలో రక్తదానం, పర్యావరణ పరిరక్షణ,జీవన నైపుణ్యాలు పెంచుతూ సేవ గుర్తుగా ఈ పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ శాసన సభ్యులు నవీన్ యాదవ్,కార్యక్రమ నిర్వహకులు యాదగిరి రెడ్డి,రవీందర్,జ్యోత్స్న దేవి,ఉమాదేవి పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూటరీపెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 21,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ లోని స్థానిక యస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా3వ మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి, సంఘ పతాకాన్నివి.బంగారయ్యలు ఆవిష్కరించారు.ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షత వహించగా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు అనుముల మధుసూదన్ రెడ్డి స్వాగతం ఉపన్యాసం చేశారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగావిచ్చేసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్య వైఖరిస్తుందని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. సామాజిక బాధ్యతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి తమ హక్కులను పెన్షనర్లుసాధించుకోవాలన్నారు.రాజ్యాంగం ప్రకారం పాలకులు నడుచుకోవడం లేదని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ నైతిక విలువలనుపాటించకపోవడం వల్ల సమాజంలో అభివృద్ధి కుంటు బడిందని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి 8 గంట నుండి 12 గంటలకు మార్చడం కార్మికులను బలహీన పరుస్తున్నదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం పేరులో గాంధీ పేరును తీసివేసి అందులో అనేక మార్పులు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర ఉద్యోగులకు వర్తింపజేసిన పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని, విద్య రంగాలని సంస్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు ఉచిత విద్యా వైద్య సౌకర్యాలను కలిగించాలన్నారు. ఉచిత పథకాల వల్ల ప్రయోజనం లేదని వాటి స్థానంలో ఉత్పాదక శక్తిని పెంచే పథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ సమస్యను తీర్చాలని టాప్రా సంఘం అభ్యుదయ పెన్షనర్ల సంఘంగాఎదగాలన్నారు. ప్రజల నుంచి ఒత్తిడి పెరిగినప్పుడే ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహించడం ఆపుతుందని అన్నారు.

## మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో సర్పంచలకు సన్మానం



ఆలేరు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ఇటీవల జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన టంగుటూరు , శర్బనాపురం గ్రామ సర్పంచులు జూకంటి అనిల్, మొగలగాని నర్సింహులను ఆదివారం భారత మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ నరసింహులు, బబ్బురి పోశెట్టి, నాయకులు బండ శ్రీనివాస్, జితేందర్ వెంకటయ్య పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

### జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య

ఆలేరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ క్రీడ మైదానంలో ఫ్రెండ్స్ క్లబ్ సహకారంతో 72వ పురుషుల కబడ్డీ జట్టును జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, మాజీ క్రికెట్ క్రీడాకారులు ఖదర్ భాష ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ దుస్తులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంపికైన



క్రీడాకారులు ఈనెల 20 నుండి 28 వరకు అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో చిమ్మిసిద్దులు, లింగస్వామి, పూల చంద్రకుమార్, రాకేష్, సందీప్, కర్ణాకర్, ప్రదీప్, రాహుల్ తేజ, ఈశ్వర్ తేజ, చందేశ్వర్ ,వరుణ్ ,కళ్యాణ్ ,మాధవ్ ,దళపతి ,నిఖిల్ ,చందన్ ,ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలశంకర్ ని సన్మానించిన సుధీర్

ఆలేరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక వార్డు మెంబర్గా పోటీ చేసి గెలుపొందిన కుమ్మరి ముద్దుబిడ్డ తేరాల బాల శంకర్ నీ ఆదివారం ఆలేరు మండల కుమర సంఘం అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, శ్రావణ్ కుమార్ ,హరీష్ సత్యనారాయణ, బాలరాజు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఊరుకునేది లేదు

### మోడీ అమిత్ షా లకు వార్నింగ్ ఇచ్చిన ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య కుంభం

భువనగిరి,డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)

పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో మహాత్మా గాంధీజి ఎప్పుడు ఉంటారని



అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ షా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల



అయిలయ్య మండిపడ్డారు.ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చిత్ర పటాలను చేత పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసనలో రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు బీర్ల అయిలయ్య ఎమ్మెల్యే కుంభం మాట్లాడు తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందన్నారు.మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్వీక మిషన్ పథకాన్ని తెచ్చిందన్నారు.గతంలో ఉపాధి హామీ నిధులు 100% కేంద్రమే భరించేది, ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రలు భరించాలని కేంద్రం అటుందన్నారు.మన రాష్ట్రంపై ఏటా 1000 కోట్లు భారం పడుతుందన్నారు.పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారే గాని బారత దేశ పేదప్రజల గుండెల్లో,గాంధీజీ ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ షా చూస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతిభ జూనియర్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలు



### విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యంబాబు,కరస్పాండెంట్ కె.వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ప్రతిభ జూనియర్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు.ప్రతి ఒక్కరి జీవితాన్ని మలుపు తిప్పే కళాశాల స్థాయి చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని చెప్పారు.తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలతో పాటు వివిధ ఎంట్రెన్స్ టెస్టులలో కూడా జాతీయ,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు.అనంతరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో కళాశాల లెక్చరర్లు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజసేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవాసమితి సేవలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):సమాజ సేవలో తమ వంతుగా సేవలందించాలనే ఉద్దేశంతో శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మొట్ట మొదటిసారిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని శ్రీవాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా,అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో సూర్యాపేట జిల్లా శ్రీవాసవి సేవాసమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన ఈ సంఘానికి జాతీయ గౌరవ అధ్యక్షులుగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ నేతృత్వంలో అంచలంచెలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు.కరోనా సమయంలో రెండు ఉభయ రాష్ట్రాల్లో కొన్ని వేల మందికి ఆనందయ్య మందును పంపిణీ చేసినట్లు తెలిపారు.నూతన సంవత్సరం 2026 నుండి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం,అట్టడుగు పేద ప్రజలకు సేవలు అందించే లక్ష్యంగా తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ సలహాదారులుగా గోపారపు రాజు,ప్రధాన కార్యదర్శిగా దేవరశెట్టి నాగరాజు,కోశాధికారిగా సోమా ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా మిర్యాల సుధాకర్, కక్కిరేణి చంద్రశేఖర్,పోతుగంటి వెంకటేశ్వర్లు,కలకోట నరసయ్య,నూక రవిశంకర్ ను నియమించినట్లు తెలిపారు.సహాయ కార్యదర్శులుగా బొమ్మిడి అశోక్,సోమా సుమన్ కుంచపర్తి రాజు,బొల్లం సురేష్,బచ్చు శ్రీనివాస్,తప్సి అనిల్ కుమార్,వీరవెల్లి విజయ శంకర్,మహంకాళి ప్రణీత్,కర్నాటి కృష్ణ,తోణుకునూరి కృష్ణమూర్తి,కార్యవర్గ సభ్యులుగా పోలా లక్ష్మీనారాయణ,కోటా శివ,చల్లా శశిధర్,వందనపు వెంకటేశ్వర్లు,కొండ అనిల్ కుమార్




సోమ ధనుంజయ్,మీలా లక్ష్మణరావు వాసా చంద్రశేఖర్,బిక్కుమళ్ళ సంతోష్,మిర్యాల పవన్ లను నియమించినట్లు తెలిపారు.ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాలపాటు తమ సేవలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గుండా పరమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆదర్శ పాలన కొనసాగించాలి నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే



**తుంగతుర్తి, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి):**

గ్రామాల్లో పారదర్శకతతో కూడిన ఆదర్శ పాలన కొనసాగించాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులను ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని సాధించడంలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నూతన సర్పంచులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం




**మునగాల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):%-**

మునగాల మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీలలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు నేడు తమ తమ గ్రామపంచాయతీల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించి అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.మండలంలోని గ్రామాల వారీగా నూతన సర్పంచులు ఇలా ఉన్నారు: ఆకుపాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విలాస కవి వసుంధర, బరాకతిగూడెంలో టీడీపీ అభ్యర్థి చల్ల గురువయ్య, ఈదులవాగు తండాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు పుల్లమ్మ, గణపవరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమరబోయిన మట్టయ్య, జగన్నాధపురంలో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి బొల్లం యమున, కలుకోవలో సీపీఐ(ఎం) అభ్యర్థి మండవ వెంకటాద్రి, కోదండరామపురంలో ఇండిపెండెంట్ అభ్యర్థి బొబ్బిలి లావణ్య, కొక్కిరేణిలో సీపీఐ(ఎం) అభ్యర్థి దాసరి శ్రీను విజయం సాధించారు. అలాగే కృష్ణానగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బేతం లలిత, మాధవరంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరె సురేందర్ రెడ్డి, ముకుందాపురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోల్లపూడి రాములమ్మ, మునగాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటి ప్రమీల, నర్సింహులగూడెంలో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి కుంచం ఇందిరా, నారాయణగూడెంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కాంపాటి వెంకటేశ్వర్లు, నరసింహపురంలో ఇండిపెండెంట్ అభ్యర్థి వేమూరి సత్యనారాయణ సర్పంచులుగా ఎన్నికయ్యారు. నేలమర్రిలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాంపంగు సుందరయ్య, విజయరాఘవపురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి పిచ్చయ్య, రేపాలలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మొగిలిచర్ల సత్యనారాయణ, తాడువాయిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలిశెట్టి రాంబాయమ్మ, సీతానగారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడావత్ వీరయ్య, వెంకటరామాపురంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బూసి వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డిగూడెంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాములమ్మ సర్పంచులుగా ఎన్నికై నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు.

# గ్రామపంచాయతీలో కోఆప్షన్ మెంబర్ గా వికలాంగులకు నియమించాలి

వికలాంగుల హక్కుల నాయకులు బండ జాంగిర్

ఆలేరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి

గ్రామపంచాయతీలో 5 శాతం రిజర్వేషన్ పాటిస్తూ కో ఆప్షన్ మెంబెర్ గా ఒక వికలాంగులను నియమించాలని వికలాంగుల హక్కుల నాయకులు బండ జహంగీర్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఐదు శాతం రిజర్వేషన్ పాటిస్తూ కోఆప్షన్ మెంబర్గా ఒక వికలాంగులను నియమించాలని ప్రజా పాలనలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వికలాంగులకు ప్రజలకు చేరవేసేందుకే కో ఆప్షన్ మెంబెర్ గా వారధిగా పనిచేస్తారన్నారు. చతిస్గడ్ ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేరళ రాష్ట్రాలలో వికలాంగులను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాయని గుర్తు చేశారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజాపాలనలో వికలాంగులకు అవకాశం కల్పిస్తే నిరంతరం పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు విజయ్ కుమార్ ,లక్ష్మణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం

నాంపల్లి, డిసెంబర్,21(ప్రజా జ్యోతి):ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందామని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పేర్కొన్నారు. కేంద్రం మోడీ సర్కార్ ఉపాధి హామీ పేరును మార్చి జి రామ్ జి బిల్లును తెస్తున్నందుకు వ్యతిరేకిస్తూ నల్ల జెండాలతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ ఎందుకు మార్చాలనుకుంటుందో సరైన సమాధానం లేకుండా పేరు మారుస్తూ ఆ నిధులను పక్కదారు పట్టించే విధంగా ఉన్నత వర్గాలకు లబ్ధి పొందే విధంగా చూస్తుందన్నారు. ఉపాధి హామీ కూలి మీద ఎంతో మంది పేదవాళ్లు ఆధారపడి ఉన్నారని తెలిపారు. పని దినాలు, కూలి పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో సిపిఎం పెద్ద ఎత్తున కూలీల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి, ఎల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణస్వీకారం చేయుచున్న పాలకవర్గాలకు హార్దిక శుభాకాంక్షలు

**బుగ్గ నవీన్, కాంగ్రెస్ మండల నాయకులు**

**ఆలేరు డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని 16 గ్రామాలలో ప్రమాణస్వీకారం చేయుచున్న సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులందరికి కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బుగ్గ నవీన్ మాట్లాడుతూ ఈరోజు ప్రమాణస్వీకారం చేయుచున్న పాలకవర్గాలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం సమన్వయం చేసుకుంటూ, గ్రామంలోని సమస్యలపై అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, త్రాగునీరు, వీధి దీపాలు మరియు రోడ్ల నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని కోరారు.

# యువత రక్తదానం చేయాలి

**- విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు**




**భూదాన్ పోచంపల్లి (ప్రజాజ్యోతి):**

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ అండ్ ఎస్ఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విద్యార్థులు విశేషంగా స్పందించారు. ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌ల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 120 మంది విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ముదిరాజ్ లు రాజకీయంగా ఎదగాలి

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ

ఆలేరు డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బెదిరిపోయిన యాకమ్మ వెంకటేష్ ముదిరాజ్ ని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ముదిరాజ్ లు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముదిరరాజ్ లు వెడకబడి ఉన్నారని ఇకముందు అయినా అన్ని రంగాలలో సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు



# కాజువే మినీ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలి

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**ఆలేరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక ముత్యాలమ్మ గుడి వద్ద ఉన్న వాగులో పటేల్ గూడ పోయే దారిలో కాజువే మినీ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వెంటనే పంచాయతీరాజ్ కమిషనర్ కి వినతి పత్రం ను ఆయన లెటర్ ఐడి ద్వారా ఫార్వర్డ్ చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, రాఘవపురం మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ , పాపకారి మాధవరెడ్డి, ఆనూర్ డీ రఘుపతి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నాలుగో వార్డు నెంబర్ బొంకూరి మల్లేష్, అనంతల సోమిరెడ్డి, గాదె సోమిరెడ్డి, రాజయ్య, అనంతరెడ్డి, విక్రమ్, ధర్మారెడ్డి ,నర్సింలు ,సత్యం సుభాష్, శుక్రుద్ రెడ పాల్గొన్నారు

# భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

**యాఫీ పోరాట ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జీఎస్టీ రద్దు**

**ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం**

**కోదాడ టౌన్,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



కేంద్ర ప్రభుత్వం భారతదేశ భీమా రంగంలో ప్రస్తుతం ఉన్న విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణం బాలాజీ నగర్ ఏజెంట్ల అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భీమా రంగంలోకి విదేశీ సంస్థలు రావడం మూలాన దేశ సంపద విదేశాలు కొల్లగొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నిర్ణయంతో దేశీయ బీమా సంస్థలు దెబ్బ తినడమే కాకుండా సామాన్య ప్రజలు పొదుపు మొత్తాలకు రక్షణ కరువు అవుతుందన్నారు. అదేవిధంగా తమ అసోసియేషన్ లియాఫీ ఆధ్వర్యంలో హక్కులను కాపాడుకునేందుకు ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. అనేకసార్లు జీఎస్టీ రద్దుకే ఢిల్లీలో ధర్నాలు చేశామని తమ అసోసియేషన్ లియాఫీ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ జీఎస్టీ రద్దు చేసింది అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. సంఘంగా కలిసి పోరాటం చేస్తేనే మన హక్కులను సాధించుకుంటామని తెలిపారు. అనంతరం ఏజెంట్లు ఐక్యత వర్ధిల్లాలి అంటూ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులుగా కంజుల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మల్లేష్, కోశాధికారిగా పసుపులేటి చిన్న వీరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోనల్ కోశాధికారి బుడిగ వెంకటయ్య, జోనల్ జాయింట్ సెక్రటరీ కొప్పోజు సూర్యనారాయణ, సౌత్ సెంట్రల్ జోన్ మెంబర్ కాంతారావు డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, ప్రధాన కార్యదర్శి దొంతినేని సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి కోదాడ గౌరవ సలహాదారులు పోతుగంటి వెంకటాద్రి, మధుర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి గ్రామ ఉప సర్పంచిగా శిరీష

నార్కట్ పల్లి, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): ఈనెల 11న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఉప సర్పంచ్ వాయిదా వేస్తూ శుక్రవారం రోజున ఎన్నికను నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నికకు ఎన్నికల అధికారి, ఎంపీడీవో సుధాకర్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ల కోరం ఏర్పాటు చేశారు. 14వ వార్డు సభ్యురాలుగా ఎన్నికైన సాంబశిరీష ప్రవీణ్ రెడ్డిని ప్రతిపాదిస్తూ ఏడుగురు సభ్యులు చేతులు ఎత్తారు. ఉప సర్పంచ్ ఎన్నికకు 14 మందిలో 12 మందిహాజరు గాక వీరిలో ఏడుగురు శిరీష రెడ్డి ని ప్రతిపాదించగా ఉప సర్పంచ్ పదవిలో ఉన్న మంటి పెల్లి శ్రీనివాస్ కు సరిపడా కోరం లేకపోవడంతో ఎన్నికల నియమావళి ప్రకారం 14వ వార్డు సభ్యురాలు శిరీష రెడ్డిని ఉపసర్పంగా నియమించినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు.




దీంతో ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠకు తెరదీసింది.

# షాపల్లి సర్పంచిగా ఏర్పుల మంజుల స్వామి

నార్కట్ పల్లి డిసెంబర్ 21( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి మండలంలోని షాపల్లి సర్పంచిగా ఏర్పుల మంజుల స్వామి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై154 ఓట్ల మెజారిటీతో ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి కి సన్మానం

నార్కట్ పల్లి, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి): ఎలక్షన్ ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని, వార్డు అభివృద్ధి కోసం ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి భాగస్వామ్యంతో చౌటబాయి గ్రామంలో ఉన్న ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నూతనంగా ఎన్నికైన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి సర్పంచ్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమ యాదగిరి రెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి, పల్లి, కొప్పుల నారాయణరెడ్డి, యానాల వీరారెడ్డి, , సోమ కిషన్ రెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, కళ్లెం సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రారెడ్డి, తోకల రవీందర్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.



## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి - ఎమ్మార్పీఎస్



చింతలపాలెం, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి): కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల బాల చంద్రుడు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతిరాల బాల చంద్రుడు మాట్లాడుతూ, కర్ల రాజేష్పై చిత్రహింసలకు పాల్పడిన పోలీసులందరిపై హత్య నేరం నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి విధుల నుంచి తొలగించాలన్నారు. ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా, ఈ కేసులో రెండవ ముద్దాయిగా పేర్కొంటున్న సీఐని మాత్రమే సస్పెండ్ చేయడం సరికాదని విమర్శించారు. ఎస్సైపై చర్యలు తీసుకోకుండా ఇంకెవరిని సస్పెండ్ చేసినా అది న్యాయం కాదని, సమాజం అంగీకరించదన్నారు. సురేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే స్థానిక కోదాడ ఎమ్మెల్యేనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కుల, మత భేదాలు లేకుండా కర్ల రాజేష్ మృతికి కారణమైన వారందరిపై చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవపంగు ఆరోన్తో పాటు నాగేశ్వరరావు, కొమ్మురామయ్య, సాంబయ్య, చింత్రియాల కిషోర్, నాగరాజు, వీరబాబు, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల తర్వాత కలిసిన విశ్వభారతి విద్యార్థులు

కోదాడ టౌన్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):

విశ్వభారతి హై స్కూల్లో 2000%-%21 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎంతో కాలం తర్వాత కలుసుకున్న సహపాఠులు తమ బాల్య జ్ఞాపకాలను, పాఠశాల రోజుల మధుర అనుభూతులను పరస్పరం పంచుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్భంగా తమ విద్యా జీవితానికి పునాదులు వేసిన గురువులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువుల బోధన, క్రమశిక్షణ, ఇచ్చిన మార్గదర్శకత వల్లే ఈ స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థుల విజయంలో తమకు భాగస్వామ్యం ఉండటం గర్వకారణమని తెలిపారు. ఈ సమ్మేళనంలో ఇలాస్, శ్రీను, సైదులు, అభిలాష్, రాజేష్, ప్రవీణ్, సుహాసిని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయత, స్నేహబంధం, జ్ఞాపకాల తీపితో నిండిపోయింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు.



## ఏవన్ బ్లడ్ డొనేషన్ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం

కోదాడ టౌన్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):

రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఏ వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు ఈరోజు కోదాడలో శ్రీకర హాస్పటల్ లో చికిత్స పొందుతున్న చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామనికి చెందిన దీపిక కు ఒక ప్యాకెట్ బి పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారు ఏ వన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి షేక్ సల్మాన్ కు ఫోన్ చేయగా మేమిస్తామని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు నజీర్ మాట్లాడుతూ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 9989197468 ఫోన్ చేసిన సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఆదర్శ పాలన కొనసాగించాలి నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే




**తుంగతుర్తి, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి):**

గ్రామాల్లో పారదర్శకతతో కూడిన ఆదర్శ పాలన కొనసాగించాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులను ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని సాధించడంలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నూతన సర్పంచులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముక్తాపూర్ క్రీడాకారుడు రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టులో ఎంపిక

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామం క్రీడాకారుడు మరాఠి లింగస్వామి ఆలేరు జడ్పీ హై స్కూల్లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ బాలురు కబడ్డీ జట్టు సెలెక్షన్లో తన ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు 25%-%28 డిసెంబర్ వరకు కరీంనగర్లో జరిగే 31 జిల్లాల రాష్ట్ర స్థాయి పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని జిలా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ పూల నాగయ్య (రిటైర్డ్ పిడి) తెలిపారు. గ్రామ ప్రజలు మరియు యువత ఆయనకు అభినందనలు తెలియజేసి, జాతీయ స్థాయి పోటీలలో కూడా మంచి ప్రదర్శన చూపాలని ఆశిస్తున్నారు.



# సంక్షేమ సారధి.. అభివృద్ధికి వారది




**నూతనకల్, డిసెంబర్ 21 ప్రజాజ్యోతి:-**

నూతనకల్ మండల కేంద్రంలో ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన అభిమానులు.. ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగన్ అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రా రాష్ట్రానికి సంక్షేమ సారధి.. అభివృద్ధికి వారది జగన్ అని కొనియాడారు.. ఏపీ రాష్ట్రానికి జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.. పక్కా అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఆయన పాలనలోనే ఆంధ్రప్రదేశ్ గొప్పగా ఏర్పడిందని పేర్కొన్నారు.. తండ్రి చూపిన దారిలో జగన్ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చారని వివరించారు.. ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఫజురుల్లా, అనిల్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సతీష్, వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# టిటిప సేవా డేస్ లో భాగంగా సేవా కార్యక్రమాలు

## అమ్మ మీద ప్రేమతో కళా వేదిక ఏర్పాటు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా డే స్- 2025లో భాగంగా సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో కొనకంచి ఆదెమ్మ, బియ్యాల లింగమ్మ జ్ఞాపకార్థం బియ్యాల రమాకుమారి,కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళావేదికను ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ కన్న తల్లి మీద




ప్రేమతో పుట్టిన ఊరికి సేవ చేయాలన్న ఆశయంతో కళావేదిక నిర్మాణంతోపాటు అంగన్వాడి కేంద్రం,ప్రైమరీ స్కూల్ కు ఎల్ఈడి టీవీలు అందజేయడం అభినందనీయం అన్నారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి,యువత కోసం,పాఠశాల టాపర్లకు నగదు



ప్రైజ్,దివ్యాంగులకు అవసరమగు పరికరాలు అందజేసేందుకు సహకరిస్తామనడం హర్షనీయం అన్నారు.బియ్యాల రమా కుటుంబం గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు.అమెరికాలో ఉండి కూడా ఉన్న ఊరిపై మమకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం నూత గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమయ్యే విధంగా కళావేదిక నిర్మించడం,పిల్లల కోసం
టీవీలు అందజేయడం అభినందనీయం అన్నారు.గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నవీన్ మల్లిపెద్ది,విజయపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,ప్రవీణ్ చింత,రమా కుమారి,మయూర్ బండారు,శ్రీనివాస్ గూడూరు,స్వాతి చెన్నూరి,సంగీత రెడ్డి కవితా రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ బహుమతి పొందిన పారుపల్లి మోత్కుపల్లి శ్రావిక

రాజాపేట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని శనివారం రాజాపేటలో జడ్పీహెచ్ఎస్ లో తెలంగాణ గణిత ఫోరం తరపున గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని మోత్కుపల్లి శ్రావిక మొదటి బహుమతి పొందారు. రాజాపేట మండల గణిత ఫోరం కన్వీనర్ పి.రాంప్రసాద్ మొదటి బహుమతి పొందిన శ్రావిక కు బహుమతిని ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుస్సా రమేష్ విద్యార్థిని ని అభినందిస్తూ ఈనెల 30వ తారీఖున జిల్లా స్థాయిలో జరిగే గణిత పోటీ పరీక్షకు అర్హత సాధించిందని తెలిపారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆశీస్సులు అందించారు.



# సర్పంచ్ లను ప్రమాణస్వీకారం చేయించే అధికారులు వీరే

రాజాపేట:డిసెంబర్ 21(ప్రజా జ్యోతి) రాజాపేట మండలం లోని గ్రామపంచాయతీ ల నూతన సర్పంచులను ప్రమాణ స్వీకారం చేయించే అధికారుల జాబితాను ఆదివారం అధికారులు ప్రకటించారు. బసంతాపురం బాదిని వెంకటరమణ, బేగంపేట గొల్లపల్లి పద్మజ, బొందుగుల ఇంద్రకార్ అనిత,బూరుగుపల్లి అల్లం ఎన్నారెడ్డి, చల్లూరు బాదిని వెంకటరమణ,దూది వెంకటాపూర్ భరత్ కుమార్, జాల షేరీ వెంకటేశ్వర్ రెడ్డి,కాల్వపల్లి ఆవుల కిషన్, కొండేటి చెరువు నరసింహ, కుర్రారం పరుచూరి సాయి చైతన్య, లక్ష్మక్క పల్లి కటకం భాస్కర్, మల్లగూడెం ఎండి ఖలీల్ అహ్మద్,నర్సాపూర్ ఆవుల



కిషన్, నమిల మెరిగ భరత్ కుమార్, న్యూజాల శేరి వెంకటేశ్వర్ రెడ్డి, పాముకుంట ఎండి ఖలీల్, పారుపల్లి ఇంద్రకర అనీత, పుట్టగూడెం నరసింహ, రఘునాథపూర్ కే . నాగవేణి, రాజపేట్ ఆవుల కిషన్, రేణిగుంట గొల్లపల్లి పద్మజ, సింగారం శేరి వెంకటేశ్వర్ రెడ్డి, సోమారం కటకం భాస్కర్లు ప్రమాణస్వీకారం చేయించనున్నారు.

# మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు.

రాజాపేట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం బేగంపేట గ్రామంలో గుర్రం నరసయ్య మరణించగా ఆదివారం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జోహార్పించారు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ
చిగుళ్ల లింగం మాట్లాడుతూ బేగంపేటలో జరిగిన భూ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు ఈ కార్యక్రమంలో మూల పోచయ్య మూల హరినాథ్ జిల్లా భూపతి వెంకటయ్య దేవి సత్తయ్య తదితరులున్నారు.



# నేలకొరిగిన ఎర్రజెండా ముద్దుబిడ్డ

**నూకల రంగారెడ్డి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు**

**గరిడేపల్లి,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):**

సమ,సమాజ స్థాపన కోసం,తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన నూకల రంగారెడ్డి(73) మరణం కమ్యూనిస్ట్ పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు గన్నా చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని,ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం ప్రజాప్రతినిధుల గెలుపు కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని అన్నారు.దొడ్డ నరసయ్య, నారాయణరావు పాల్వాయి రామకోటేశ్వరరావుల నాయకత్వంలో హుజూర్ నగర్ తాలూకాలో నిర్వహించిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని వారు గుర్తు చేశారు.ఇవాళ దేశంలో పెరుగుపోతున్న మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడటమే ఆయనకిచ్చే ఘన నివాళి అని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కమ్యూనిస్టు లను అంతం చేస్తామని బీరాలు పలుకుతున్నారని,ప్రపంచంలో కమ్యూనిజాన్ని అంత మొందించడం ఎవరి తరం కాదని వారు అన్నారు.ఈ నివాళులర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, సిపిఐ నాయకులు త్రిపుర%శీ% సుధాకర్ రెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్,ఎడవల్లి అంజన్ రెడ్డి, కొమర్రాజు వెంకట్ పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పథకంలో గాంధీజీ పేరు తొలగింపు సరికాదు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)

:ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ జీ రామ్ జీగా మార్చడం సరికాదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ కొత్త బిల్లు కేవలం ఒక పేరు మార్పు మాత్రమే కాదని అన్నారు.కొత్త పథకంలో 60,40 నిష్పత్తిలో నిధులను తెరపైకి తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని అన్నారు.ఈ నిబంధన వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని,ఇది పేదలకు పని కల్పించే పథకాన్ని దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను ఇప్పుడు వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గా మార్చడం సరికాదన్నారు.గ్రామాలే భారతదేశానికి ఆత్మ అని




గాంధీజీ అన్న మాటలే నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో 2005లో ఆనాటి యూపీఎ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ప్రాణం పోసిందన్నారు.అందుకే ఆ పథకానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టారని పేర్కొన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భరత్ గౌడ్ సన్మానించిన ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి



నార్కట్ పల్లి, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి ):

ఎలక్షన్ ప్రచారంలో ఇచ్చిన హామీలను త్వరలో నెరవేరుస్తానని, వార్డు అభివృద్ధి కోసం ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి భాగస్వామ్యంతో చౌటబాయి గ్రామంలో ఆదివారం నాడు సాయంత్రం సర్పంచ్ భరత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా నూతనంగా ఎన్నికైన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ను ఘనంగా సన్మానించారు. సోమవారం ఉదయం 10 గంటలకు నార్కట్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రమాణ స్వీకారం నీకి ప్రతి ఒక్కరు రావలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో సోమ యాదగిరి రెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి, పల్లి, కొప్పుల నారాయణరెడ్డి, యానాల వీరారెడ్డి, , సోమ కిషన్ రెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, కళ్లెం సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రారెడ్డి, తోకల రవీందర్ రెడ్డి, యువకుల పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 481 కేసులు పరిష్కారం

- కక్షిదారులకి కుదిరిన ఒప్పందం

రామన్నపేట, డిసెంబర్ 21 ప్రజా జ్యోతి

రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్యలు కలిసి కోర్టు హల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పిట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు





పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయం ఎదుట రైతు ధర్నా

గుండాల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట నూనెగూడెం గ్రామానికి చెందిన రైతు అండెం రాంరెడ్డి బురద బట్టలతో నిరసన చేపట్టారు.తన సొంత పొలంలో వరి నాటు వేస్తున్న సమయంలో సమీప రైతులు అక్రమంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించారని ఆయన ఆరోపించారు.ట్రాన్స్ఫార్మర్ తొలగింపుతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వరి నాట్లు వేసేందుకు వచ్చిన కూలీలు వెనుదిరిగి వెళ్లిపోయారని వాపోయారు.విద్యుత్ అధికారుల అండదండలతోనే సదరు వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించారని




ఆరోపించిన రాంరెడ్డి, ప్రైవేటు వ్యక్తులు చేసిన అక్రమానికి విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన వల్ల తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు.తక్షణమే ట్రాన్స్ఫార్మర్‌ను తిరిగి ఏర్పాటు చేసి తన పొలానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆయన విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు

# కొలువు తీరనున్న... గ్రామ పంచాయతీకి కొత్త శక్తి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)

మండలంలోని గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు సోమవారం తమ పదవులను స్వీకరించనున్నారు. మొత్తం 21 సర్పంచులలో కాంగ్రెస్ 11, బిఆర్ఎస్ 9, స్వతంత్ర 1 సర్పంచ్ గెలిచారు. వారిలో పెద్దగూడెం సర్పంచ్ పక్కీరు లతనర్సిరెడ్డి (కాంగ్రెస్), జూలూరు సర్పంచ్ కాసుల అంజయ్యగౌడ్ (కాంగ్రెస్), పిలాయిపల్లి సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మీ (కాంగ్రెస్), గౌస్కొండ సర్పంచ్ ముసు కుంట్ల నరేష్ గౌడ్(కాంగ్రెస్), వంకమామిడి సర్పంచ్ మచ్చ శ్రీనివాస్(కాంగ్రెస్), పెద్దరావుల పల్లి సర్పంచ్ మోటె బాలకృష్ణ(కాంగ్రెస్), జగత్ పల్లి సర్పంచ్ ఇట్టమొని గీత మహేష్ యాదవ్ (కాంగ్రెస్), శివారెడ్డిగూడెం సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, కనుముక్కుల సర్పంచ్ చుక్క శోభ(కాంగ్రెస్), అంతమ్మగూడెం సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి (కాంగ్రెస్), దంతూరు సర్పంచ్ గొరుగంటి సువర్ణ రవీందర్(కాంగ్రెస్), ధర్మారెడ్డిపల్లి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి (బిఆర్ఎస్), ఇంద్రియాల సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ (బిఆర్ఎస్), రామలింగంపల్లి సర్పంచ్ మండల రేనమ్మ (బిఆర్ఎస్), కప్రాయపల్లి సర్పంచ్ రాగీరు నర్మద సత్యనారాయణ (బిఆర్ఎస్), దేశముఖి సర్పంచ్ దుర్గం జంగయ్య (బిఆర్ఎస్), జలాల్ పూర్ సర్పంచ్ శాపాక లింగస్వామి (బిఆర్ఎస్), మెహర్ నగర్ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య (బిఆర్ఎస్), జుబ్లాక్ పల్లి సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ (బిఆర్ఎస్), దోతిగూడెం సర్పంచ్ యాట జంగయ్య (స్వతంత్ర), భీమన పల్లి సర్పంచ్ కర్నాటీ వరలక్ష్మీ పాండు కొత్త పదవిలో ప్రవేశిస్తున్నారు. వివిధ గ్రామాల 21 ఉపసర్పంచులు, 171 వార్డు సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల కోసం ఈ కొత్త పాలకవర్గం కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.



# గురువుల ఆత్మీయ కలయిక

## దిస్టాండర్డ్ స్కూల్ 50 వ సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ ఉపాధ్యాయులు

## జ్ఞాపకాలతో గడిపిన గురువందనం

## గురువుల కళ్లల్లో ఆనంద భాష్పాలు

**నాగార్జునసాగర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

కాలం మారింది మనుషులు మారారు కానీ ఆ గురుశిష్యుల అనుబంధం,ఆనాటి విద్యా బోధనలోని మాధుర్యం మాత్రం చెక్కుచెదర లేదు.నాగార్జునసాగర్ విద్యా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్టాండర్డ్ హైస్కూల్ స్థాపించి 50 ఏళు




(గోల్డెన్ జూబ్లీ) పూర్తయిన సందర్భంగా ఆదివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ఉర్దూ మీడియం ప్రాంగణంలో కరస్పాండెంట్ నఫీసా ఖాన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు,1975 - 2017 వరకు 50 సంవత్సరాలలో స్టాండర్డ్ పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన వారు అందరూ ఈఆత్మీయసమ్మేళనంలో భాగస్వాములు అయ్యారు,సాగర్ తీరాన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం,మధుర జ్ఞాపకాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.అర్ధ శతాబ్దపు అక్షర ప్రయాణం ఐదు దశాబ్దాల క్రితం సాగర్ గడ్డపై విద్యా వెలుగులు నింపాలనే సంకల్పంతో ప్రారంభమైన స్టాండర్డ్ స్కూల్,ఎంతో మంది ఉత్తమ పౌరులను తీర్చిదిద్దింది.ఈ సుదీర్ఘ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు,దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకరినొకరు కలుసుకోవడం విశేషం,ఆనాటి ప్రధానోపాధ్యాయుల నుండి,నాడు యువ ఉపాధ్యాయులుగా సేవలందించిన వారి వరకు అందరూ ఈ వేడుకకు హాజరయ్యారు.

**జ్ఞాపకాల ఆత్మీయ పలకరింతలు**

ఈ సందర్భంగా నిర్వహించిన సమ్మేళనంలో ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు,నాడు మేము నేర్పిన అక్షరాలు నేడు సమాజంలో వెలుగులు నింపుతుంటే చూసి గర్వపడుతున్నాం అని వారు భావోద్వేగానికి లోనయ్యారు, అలనాటి తరగతి గదులు,క్రమశిక్షణ, విద్యార్థుల అల్లరి,కష్టసుఖాలను



గుర్తుచేసుకుంటూ రోజంతా పాత జ్ఞాపకాలతో సాగింది.

**ఘన సన్మానం**

సమ్మేళన నిర్వాహకులు ప్రధానోపాధ్యాయు లు నఫీషా ఖాన్ ను ఘనంగాసన్మానించారుశాలువాలు కప్పి,జ్ఞాపికలను అందజేసి వారి పాదాలకు నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ దృశ్యం చూసిన వారికి గురు-శిష్యుల సంబంధం ఎంత పవిత్రమైనదో మరోసారి చాటిచెప్పి నట్లయింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ పాఠశాల ఎంతో మంది ఉత్తమ పౌరులను తీర్చిదిద్దింది,50 ఏళ్ల ఈ ప్రయాణంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది,క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు నేటి ఆధునిక కాలంలో కూడా నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి ఉపాధ్యాయులుగా మీరు అందించిన సేవలు వెలకట్టలేనివని ఆమె గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుమలగిరి సాగర్ ఎం.ఈ.ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన స్టాండర్డ్ హై స్కూల్ ఎంతో ఉన్నతికి ఎదుగుతూ ఎంతోమందిని ఆదరించిన కరస్పాండెంట్ నఫీసా ఖాన్ కు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుర్మా రెడ్డి ప్రసాదరావు, సరోజిని,రమణి,చెన్నమ్మ,రామకృష్ణ,లక్ష్మి, చశ్రీవాణి,మల్లికార్జున,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## మున్సిపల్ అధికారులకు ఆదేశాల

**మిర్యాలగూడ, డిసెంబర్ 21,( ప్రజాజ్యోతి )**

:పట్టణం నడిబొడ్డున వున్న సుందరయ్య పార్కులో వున్న సమస్యలు జనవరి 1వరకు సవరించి సుందరంగా తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధికారులతో కలిసి పార్కు ను ఆకస్మిక తనిఖీ చేశారు. పార్కులో సందర్శకులు, వాకర్స్ తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా పార్కులో వాకింగ్ ట్రాక్, గార్డెనింగ్, లైటింగ్ సమస్యలు వున్నాయని వారు ఎమ్మెల్యే కు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ జనవరి 1నాటికి యుద్ధప్రాతిపాధికన సమస్యలు తొలగించి పార్కును సుందరంగా మార్చి అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి వెంకన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, తదితరులున్నారు.





# ప్రోటోకాల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు . ఈఓ వెంకట్రావు..

యాదగిరిగుట్ట డిసెంబర్21(ప్రజా జ్యోతి): శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపై ప్రోటోకాల్ కార్యాలయాన్ని ఆలయ ఈవో ఎస్. వెంకట రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా ప్రోటోకాల్ విభాగం పనితీరు, విధి నిర్వహణ తీరు మరియు అమలులో ఉన్న విధానాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా వీఐపీ కార్యక్రమాల షెడ్యూల్, ఉన్నతాధికారుల దర్శన ఏర్పాట్లు,



ఇతర ప్రోటోకాల్ వివరాలు, అలాగే ప్రోటోకాల్‌కు అర్హులైన వ్యక్తుల వివరాలను విచారించి పరిశీలించారు. సంబంధిత రిజిస్టర్లు, రికార్డులు, ఫైళ్ళను పరిశీలించి, విధివిధానాలు సక్రమంగా పాటించబడుతున్నాయా లేదా అన్న విషయంపై ఆరా తీశారు. దాతలకు,ఆర్మీ అధికారులకు కల్పిస్తున్న ప్రోటోకాల్ దర్శన సదుపాయాలు, వారికి అందిస్తున్న సౌకర్యాలు, దర్శన సమయంలో అనుసరిస్తున్న మార్గదర్శకాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని, వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. ఈ రోజు సంబంధించిన వీఐపీ దర్శన లేఖలు, ఇతర సూచనాత్మక మరియు అనుమతి లేఖలను తనిఖీ చేసి పరిశీలించారు.

ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, అయితే సాధారణ భక్తులే దేవస్థానానికి ప్రధాన ఆధారం అన్న విషయాన్ని ప్రతి ఉద్యోగి గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దర్శనాల్లో సాధారణ భక్తులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి అసౌకర్యం కలగకూడదని ఈఓ ఆదేశించారు.ప్రోటోకాల్ విభాగం సిబ్బంది పూర్తిస్థాయి బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అన్ని దర్శనాలు నిబంధనల ప్రకారమే ఉండాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమశిక్షణతో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఈఓ ఎస్. వెంకట రావు తెలియజేశారు.

# యాదగిరీశ్వరుని దర్శించుకున్న మధ్యప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి..

యాదగిరిగుట్ట,డిసెంబర్21(ప్రజా జ్యోతి):శ్రీ లక్ష్మీనరసింహస్వామి మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బీ పీ శర్మ కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు మాధవాచార్యులు వేద మంత్రాలతో ఆశీర్వాదం చేశారు. న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు స్వామి వారి మహా ప్రసాదం లడ్డు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నర్తనశాల అకాడమీ ఆఫ్ డాన్స్ (తెన్నేటి శ్రావణి) లండన్ వారి బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.



## ధ్యానంతోనే ప్రపంచ శాంతి సాధ్యం



కోదాడ టౌన్,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):
ప్రపంచవ్యాప్తంగా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని శ్రీరామచంద్ర మిషన్ ప్రతినిధులు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా కోదాడలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వందలాదిమందితో సామూహిక ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచ శాంతికి, దయ, కరుణ వంటి మానవీయ విలువల పెంపునకు ధ్యానం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేసే శక్తి ధ్యానానికి ఉందన్నారు. మొత్తం 171 దేశాల్లో ఏకకాలంలో ఈ వేడుకలు జరుపుకోవడం విశేషమన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం ధ్యానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్  శివశంకర్, రామకృష్ణ, చంద్రశేఖర్, కనకదుర్గ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటినుండి వెళ్లి.. కాలువలో శవమై తేలిన వ్యక్తి

మిర్యాలగూడ, డిసెంబర్ 21,( ప్రజాజ్యోతి ):మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలో జంకుతండా రాజీవ్ నగర్ కు చెందిన అన్నపూరీ జానయ్య (52) ఈ నెల 14న ఇంటినుండి వెళ్లి పోగా ఆదివారం వజీరాబాద్ మేజర్ కాలువలో మృతదేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్ ఐ ఎం లక్ష్మయ్య తెలిపారు. జానయ్య లక్ష్మమ్మ భార్యాభర్తలు  వారి కూతుళ్లు నల్లగొండలో నివాసం ఉంటారు. ఈనెల 14న ఇంటి నుండి బయటకు వెళ్లిన జానయ్య ఇంటికి రావకపోవడంతో కూతుర్ల వద్దకు వెళ్లినట్లుగా భావించి అతని గురించి కుటుంబ సభ్యులు వెతకలేదన్నారు.కానీ అక్కడకు వెళ్లలేదని తెలియడం తో వెతుకుతుండగా, అదే గ్రామానికి చెందిన మడుపు రమణ బట్టలు ఉతికెందుకు కాలువ వద్దకు వెళ్లగా జానయ్య కాలువలో శవంగా పడివుండటం చూసి కుటుంబ సభ్యులకు తెలుపగా పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు భార్య పిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ తెలిపారు.



# పల్లెపాలనలో నారీమణులు

**-మండలంలో 29 పంచాయతీలకు 14 మంది అతివలే**

**-జనరల్ స్థానాల్లోనూ సత్తా చాటిన అతివలు**

**-మొత్తం 29 గ్రామ పంచాయతీలల్లో 14మహిళా సర్పంచులు ఎన్నిక,15పురుషులు సర్పంచ్లు గా విజయం**

నిడమానూరు, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో నారీమణులు సత్తాచాటారు. రిజర్వ్డ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో విజయం సాధించారు. పురుషులతో పోలిస్తే అత్యధిక గ్రామ పంచాయతీలను అతివలే పాలించనున్నారు. పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు 50 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తూనే జనరల్ స్థానాల్లో పురుషులతో పోటీలో నిలిచే అవకాశం కల్పించారు. దీంతో పలు జనరల్ స్థానాల్లోనూ వారు విజయఢంకా మోగించి సర్పంచ్ పీఠం దక్కించుకున్నారు. మండలంలోని 29 గ్రామాపంచాయితీలు ఉండగా 29 జీపీల్లో ఎన్నికలు జరిగాయి.

కలిసొచ్చిన రిజర్వేషన్లు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం వరకు రిజర్వేషన్ కల్పించడంతో సర్పంచ్, వార్డు స్థానాల్లో వారి ప్రాతినిధ్యం కీలకంగా మారింది. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు



నిర్వహించారు. రెండో విడతలో , నిడమానూరు  మండలాల్లోని 29పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించగా 14 స్థానాలను మహిళలు సర్పంచ్ గా దక్కించుకున్నారు .. మరో 15 పంచాయతీల్లో పురుషులు  సర్పంచ్ గా విజయం సాధించారు.

-కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కీలకం..

అవకాశాలను అందిపుచ్చుకుని సర్పంచులుగా గెలిచిన మహిళలకు పల్లె పాలనలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కీలకంగా మారనుంది. అధికారిక కార్యక్రమాలు, విధి నిర్వహణ, అభివృద్ధి పనులు చేపట్టే విషయాల్లో జోక్యం చేసుకుంటే వారి స్వేచ్ఛకు భంగం కలిగించడమే అవుతుంది. పగ్గాలు దక్కినా కొన్నిచోట్ల పాలనలో అవకాశం కల్పించ కుండా భర్తలు, కుమారులే అధికారం చెలాయించిన ఘటనలు అనేకం ఉన్నాయి.కుటుంబం నుంచి మద్దతు దక్కితే ఊరిని బాగుచేయడం వారికి పెద్ద సమస్య కాదు. మహిళలు ఎన్నిక కావడం శుభపరిణామమని విశ్లేషకులు చెబుతున్నారు

-మోడల్ గా తీర్చిదిద్దుతా: గోగుల సుజాత నాగయ్య (సర్పంచ్ )వడ్డెరిగూడెం,

గ్రామంలోని సమస్య లపై దృష్టి సారిస్తా. ఐదేళ్లలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి వడ్డెరిగూడెంని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతా. నిధులు, అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకుని పంచాయతీకి గుర్తింపు తీసుకువస్తాను.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత:నిడమనూరు సర్పంచ్ -శేషరాజు సంధ్య శ్రీను ,గ్రామాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపడ తాను. ప్రజల మన్ననలు పొందితే అభివృ ద్ధి సాధ్యపడినట్లే భావిస్తాను. గ్రామస్తుల సహకారం, నిరంతర కృషితో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాను.

-పనులపై దృష్టి :వోట్టే లింగమ్మ సర్పంచ్,వెనిగండ్ల,

పంచాయతీలో అభివృద్ధి పనులపై దృష్టిసారిస్తా. దశాబ్ద కాలంగా మేము చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని ఈసారి ప్రజలు నన్ను ఎన్నుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా,

సమస్యలు పరిష్కరిస్తా..-ఊట్కూరు సర్పంచ్,కురుమేటి వసుమతి, నర్సింహ్మా

పాఠశాలల అభివృద్ధి, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా. ప్రజా భిప్రాయాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా పనిచేసి ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతా.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా:రూపని పుష్పలత కృష్ణయ్య (సర్పంచ్) గుంటిపల్లి ,

నమ్మకంతో ప్రజలు ఓటేసి నన్ను గెలిపించుకున్నారు. అభివృ ద్ధి, సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తా. గ్రామస్థులు సహకారంతో పనులు చేపడుతా. నిధులు సక్రమంగా వినియోగించి పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తా.

బాధ్యతాయుతంగా పని చేస్తా: చెరక సంధ్య శ్రీను,సోమారిగుడెం, సర్పంచ్

సోమవారిగూడెం గ్రామాభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తా. పంచాయతీలో మొదటి మహిళా సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. నమ్మకంతో గెలిపించిన ప్రజలతో




కలిసి పనిచేసేందుకు ముందడుగు వేస్తా.